వాయిస్ ఆఫ్
వందే భారతి
Voice of Vande Bharath
తెలుగు దినపత్రిక

TGTEL/25/A4812

సంపుటి : 01| సంచిక : 95 | పేజీలు : 04| వెల: రూ.3/- తెలంగాణ బుధవారం | నవంబర్ 04, 2026


2లో..

ఇది కాలం తెచ్చిన కరువు కాదు..

పాలకులు తెచ్చిన కరువు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

కేసీఆర్‌పై అక్కసుతోనే కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు పడావు

సముద్రంలోకి వెయ్యి టీఎంసీలు పోయినా రైతులకు సాగునీరు ఇవ్వలేదని రేవంత్ ప్రభుత్వంపై ధ్వజం

మల్లావఝుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవంలో పాల్గొన్న కేటీఆర్

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో నిరంతర సంప్రదింపులు

- సీఎం రేవంత్ రెడ్డి
- ముంపు వివరాలు, ఒప్పందాల పత్రాలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష


2లో..

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం

- బీజేపీ 'మహా పాదయాత్ర'
- కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా నిర్మల్‌లో బీజేపీ సమరశంఖం
- ఈటల రాజేందర్, బండి సంజయ్ సహా పాల్గొన్న ప్రముఖ బీజేపీ అగ్రనేతలు


2లో..

ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ!

- కాంగ్రెస్, బీజేపీల రాజకీయ డ్రామాలు
- కరువుతో తెలంగాణ తల్లడిల్లుతుంటే రేవంత్, అమిత్ షాల బాధ్యతారాహిత్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్
- అమలవుతోంది 'అనుముల రాజ్యాంగమా'? 'అంబేద్కర్ రాజ్యాంగమా'?
- డీజీపీని నిలదీసిన బీఆర్ఎస్

4లో..

- తెలంగాణకు రూ.20 వేల కోట్ల కరువు సాయం ప్రకటించాలని విజ్ఞప్తి

BIGGEST FACTORY OUTLET EVER
MEGA MUKUNDA
@ PNR EMPIRE, 1ST FLOOR
GRAND OPENING ON 4TH NOV
ADDRESS: PNR Empire, 1ST Floor, KPHB. | CONTACT: +91 80960 97098 / 970 303 6161
INAUGURAL OFFER STARTS FROM NOVEMBER 4TH TO NOVEMBER 15TH
FLAT 6.99% VA
WITH ZERO MAKING CHARGES
DIAMOND OFFER
FLAT 25% OFF ON VA
DIAMOND KUNDAN 18KT
₹48,450/-
PER CARAT
EF-VVS QUALITY
Offer Valid Across All Stores
V.A. 2-12%
NO MAKING CHARGES
HALLMARK GOLD JEWELLERY
GET 65% EXCHANGE VALUE ON ALL STONES
MUKUNDA® JEWELLERY
DIAMONDS • GOLD • SILVER
OUR STORES
KUKATPALLY | KHAMMAM | KOTHAPET | SOMAJIGUDA | HANAMKONDA
SUCHITRA | CHANDA NAGAR | JUBILEE HILLS | VIZAG (VISAKHAPATNAM) | BANGALORE
VIJAYAWADA | RAJAHMUNDRY | PURVI @KPHB
040-28 99 99 99
*T&C APPLY

వాయిస్ ఆఫ్ వందే భారత్
Voice of Vande Bharath
VOICE OF VANDE BHARATH
బుధవారం, నవంబర్ 04, 2026

తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్రతో నిరంతర సంప్రదింపులు

- సీఎం రేవంత్ రెడ్డి
- ముంపు వివరాలు, ఒప్పందాల పత్రాలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణ అంశంలో మహారాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా ప్రాజెక్టు వల్ల జరిగే ముంపునకు సంబంధించిన పూర్తి వివరాలతో అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి తుమ్మిడిహెట్టి బ్యారేజీపై అధికారులతో సీఎం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే మహారాష్ట్రతో కుదుర్చుకున్న ఒప్పందాలు, ఇతర అంశాలకు సంబంధించిన పత్రాలను ఆ రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇటీవల మహారాష్ట్రతో జరిపిన చర్చలు, సంబంధిత పురోగతిపై సమీక్ష సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

• ముంపు భూములకు పరిహారం..

మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములకు తగిన పరిహారం చెల్లించడానికి తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకోసం అవసరమైన నిధులను ఉమ్మడి ఖాతాలో (జాయింట్ అకౌంట్‌లో) జమ చేయడానికి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. భూముల ముంపునకు సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సర్వేకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని, వారికి కావాల్సిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. పాలకులు తెచ్చిన కరువు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేసీఆర్‌పై అక్కసుతోనే కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులు పడావు
- సముద్రంలోకి వెయ్యి టీఎంసీలు పోయినా రైతులకు సాగునీరు ఇవ్వలేదని రేవంత్ ప్రభుత్వంపై ధ్వజం
- మల్లావరుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవంలో పాల్గొన్న కేటీఆర్





హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తెలంగాణలో మళ్లీ కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "తలాపున గోదావరి పారుతున్నా మన చేలు, చెలకలు ఎడారిగా మారుతున్నాయి. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. పాలకులు తెచ్చిన కరువు" అని స్పష్టం చేశారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ కవి, గోదావరి గొంతుక మల్లావరుల సదాశివుడు స్మారక పురస్కార ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 2024–25 సంవత్సరానికి గాను చెమన్ సింగ్, 2025–26 సంవత్సరానికి సంగిశెట్టి శ్రీనివాస్‌లకు సదాశివుడు స్మారక పురస్కారాలను కేటీఆర్ అందజేశారు. అలాగే సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలు అందించిన తిరునగరి దేవకిదేవి, కవ్వంపల్లి స్వామిలను ఘనంగా సత్కరించారు.

• వెయ్యి టీఎంసీలు సముద్రపాలు ..

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు ప్రకృతి వైపరీత్యం కాదని, పాలకుల అసమర్థతకు ప్రత్యక్ష నిదర్శనమని ఆరోపించారు. ఈ ఏడాది కేవలం ఏడున్నర నెలల్లోనే గోదావరి నుంచి 750 టీఎంసీలు, కృష్ణా నది నుంచి 258 టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా వెళ్లిపోయాయని తెలిపారు. నీళ్లను ఎత్తిపోసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసినా ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోకుండా వాస్తవాలను బుకాయిస్తోందని మండిపడ్డారు. కేసీఆర్‌పై ఉన్న అక్కసుతోనే కాళేశ్వరం, పాలమూరు ప్రాజెక్టులను పక్కనబెట్టి రైతులకు సాగునీరు అందకుండా చేశారని విమర్శించారు. మల్లావరుల సదాశివుడు సాహిత్య సేవలను కేటీఆర్ కొనియాడారు. "జలసాధన ఉద్యమంలో ఆయన రాసిన 'తలాపున పారుతుంది గోదావరి' పాట ప్రజల్లో గొప్ప చైతన్యాన్ని నింపింది. గోదావరి జలాలను మళ్లీ తెలంగాణ పొలాలకు మళ్లించి పండించడమే సదాశివుడికి ఇచ్చే నిజమైన నివాళి" అని పేర్కొన్నారు. తెలంగాణ మళ్లీ దీపస్తంభంలా వెలుగొందాలని ఆయన ఆకాంక్షించారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం

- బీజేపీ 'మహా పాదయాత్ర'
- కాంగ్రెస్ అసత్య ప్రచారాలకు వ్యతిరేకంగా నిర్మల్‌లో బీజేపీ సమరశంఖం
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో భారీ పాదయాత్ర
- ఈటల రాజేందర్, బండి సంజయ్ సహా పాల్గొన్న ప్రముఖ బీజేపీ అగ్రనేతలు



నిర్మల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : కేంద్ర ఎన్నికల సంఘం, ఎస్.ఐ.ఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా బీజేపీ సమరశంఖం పూరించింది. "ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం.. అరాచకవాదాన్ని అంతం చేద్దాం" అనే ప్రధాన నినాదంతో నిర్మల్ జిల్లా కేంద్రంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నాయకత్వంలో భారీ "మహా పాదయాత్ర"ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొని పాదయాత్రను ముందుకు నడిపారు.



కదలివచ్చిన అగ్రనేతలు

కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ నిర్వహించిన ఈ మహా పాదయాత్రకు బీజేపీ ముఖ్య నేతలు, శ్రేణులు భారీగా తరలివచ్చారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ (ప్రభారి) సునీల్ బన్సల్ పాల్గొని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహ ఇంచార్జీలు, రాజ్యసభ సభ్యురాలు రేఖా శర్మ, కర్ణాటకలోని బెలగావి దక్షిణ్ ఎమ్మెల్యే అభయ్ పాటిల్, ఆదిలాబాద్ ఎంపీ గోడం నాగేష్, ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్‌లతో పాటు పలువురు బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొని పాదయాత్రను విజయవంతం చేశారు.

పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ఖమ్మం కలెక్టరేట్‌లో ఉద్యోగులను అభ్యర్థించిన బీఆర్ఎస్ నాయకులు
- ప్రజాస్వామ్య బలోపేతానికి ఓటు హక్కు నమోదు కీలకమన్న నాయకులు



ఖమ్మం, వాయిస్ ఆఫ్ వందే భారత్ : అర్హులైన ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు రాకేష్ రెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులను కలిసి, గడువులోగా ఓటరు నమోదు పూర్తి చేసుకోవాలని వారు అభ్యర్థించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రజలకు విశేష సేవలందిస్తున్న పట్టభద్రులు తమ ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియ మరింత బలోపేతం కావాలంటే అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఓటరు నమోదును ప్రతి ఒక్కరూ తమ పౌర బాధ్యతగా భావించి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, బీఆర్ఎస్ నాయకులు మురళి, సతీష్, కళ్యాణ్ పాల్గొన్నారు.

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
బుధవారం, నవంబర్ 04, 2026

కొడుకుకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కేటీఆర్

- మస్కట్ నుండి స్వదేశానికి లక్ష్మి!
- నేరుగా సీఎం నియోజకవర్గానికే చెందిన బాధితురాలికి అండగా నిలిచిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి భావోద్వేగంతో కృతజ్ఞతలు తెలిపిన బాధితురాలు





హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : "నెల రోజుల్లో నీ తల్లిని సురక్షితంగా ఇంటికి తీసుకొస్తా.." అని ఓ కొడుకుకి ఇచ్చిన మాటను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిలబెట్టుకున్నారు. ఉపాధి పేరిట ఏజెంట్ల చేతిలో మోసపోయి మస్కట్‌లో చిక్కుకుపోయిన బాధితురాలిని క్షేమంగా స్వదేశానికి రప్పించి ఆ కుటుంబంలో వెలుగులు నింపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం, గోకఫసల్వాడ గ్రామానికి చెందిన తుప్పుడు లక్ష్మి, ఆమె భర్త వెంకటప్ప ఉపాధి కోసం గతేడాది ఫిబ్రవరి 27న మస్కట్‌కు వెళ్లారు. అక్కడ ఏజెంట్ చెప్పిన పని కాకుండా వేరే పని ఇవ్వడంతో లక్ష్మి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. దీనికి తోడు స్థానిక యజమాని (కఫీల్) ఆమె పాస్‌పోర్టును గుంజుకుని భారత్‌కు పంపేందుకు నిరాకరించాడు. ఏజెంట్ కూడా ఫోన్ ఎత్తకపోగా, తిరిగి రావాలంటే రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. వైపై, సిమ్ కార్డు సేవలు కూడా నిలిచిపోవడంతో లక్ష్మి కష్టాలు రెట్టింపయ్యాయి.

• కేటీఆర్‌కు వినతి – వెనువెంటనే స్పందన

పక్కింటి వారి ఇంటర్నెట్ సహాయంతో లక్ష్మి తన కుమారుడు రాజుకు సమాచారం అందించగా, ఆవేదన చెందిన రాజు సెప్టెంబర్ 29న హైదరాబాద్‌లో కేటీఆర్‌ను కలిసి తమ పరిస్థితిని వివరించాడు. స్పందించిన కేటీఆర్.. నెల రోజుల్లోనే పాస్‌పోర్టు సమస్యను పరిష్కరించి తల్లిని క్షేమంగా తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. వెంటనే విదేశాంగ సంబంధిత అధికారులకు లేఖ రాయడంతో పాటు అవసరమైన చర్యలు వేగవంతం చేయడంతో లక్ష్మి స్వదేశానికి చేరుకునేందుకు మార్గం సుగమమైంది.

• మాట నిలబెట్టుకున్నారు: లక్ష్మి భావోద్వేగం

స్వదేశానికి చేరుకున్న లక్ష్మి, తన కుటుంబ సభ్యులతో కలిసి తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను నేరుగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "మా కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉన్న సమయంలో కేటీఆర్ అన్న మాకు కొండంత అండగా నిలిచారు. నా కొడుకుకి ఇచ్చిన మాట ప్రకారం నెల రోజుల్లోనే నన్ను ఇంటికి రప్పించారు. ఆయన చేసిన సహాయాన్ని జీవితాంతం మర్చిపోలేను" అని కంటతడి పెట్టుకున్నారు.

భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ చాగంటి

వేదస్వస్తి, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ ధర్మకర్తలు, అర్చకులు



వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ప్రవచనకర్త డాక్టర్ చాగంటి కోటేశ్వర రావు బుధవారం ఉదయం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు ఆలయ చైర్మన్ డాక్టర్ బి. శివసుబ్రహ్మణ్యం, ప్రధానార్చకులు శ్రీభద్రకాళి శేషులు మరియు ధర్మకర్తల మండలి పూర్ణకుంభం, వేదస్వస్తి మంత్రోచ్చారణల నడుమ ఘన స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న చాగంటి కోటేశ్వర రావు ముందుగా గోకులంలో గోప్రదక్షిణ చేశారు. అనంతరం శ్రీ వల్లభ గణపతిని దర్శించుకుని, శ్రీ భద్రకాళి అమ్మవారి మూలవిరాట్టును దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు, అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి, మహామండపంలో ఆయనకు మహదాశీర్వచనం అందించారు. పూజా కార్యక్రమాల అనంతరం మహామండపంలో సమకూడిన భక్తులను ఉద్దేశించి డాక్టర్ చాగంటి కోటేశ్వర రావు ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. చాగంటి గారి ప్రవచనాన్ని ఆలకించేందుకు వరంగల్ మహానగరం నలుమూలల నుండి భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, మయూరి రామేశ్వర్‌రావు, కమటం వేణుగోపాల్, మాడిశెట్టి సతీష్, కల్లూరి పవన్ కుమార్, చిదురాల అంజనీదేవి, పేరాల శ్రీనివాస రావు, రమేష్ చంద్ భంగ్, డాక్టర్ వాసవీ రెడ్డి, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

వరంగల్ నగర అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్‌లపై కేంద్రం సమీక్ష

- పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరాలు అందించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి
- గ్రేటర్ వరంగల్ డీపీఆర్‌లపై కేంద్ర మంత్రిత్వ శాఖ సంతృప్తి

హనుమకొండ, వాయిస్ ఆఫ్ వందే భారత్ : అర్బన్ ఛాలెంజ్ ఫండ్‌కు సంబంధించి వరంగల్ మహా నగరంలో చేపట్టనున్న పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టుల సమగ్ర నివేదికలపై కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ, మిషన్ డైరెక్టర్ ఇషా కలియా న్యూఢిల్లీ నుంచి మంగళవారం ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి, మున్సిపల్ కమిషనర్ వెంకన్న ఇతర అధికారులతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నగర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రాజెక్టులపై సుదీర్ఘంగా సమీక్షించారు. కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా ప్రాజెక్టుల సమగ్ర వివరాలను కేంద్ర అధికారులకు వివరించారు. భవిష్యత్తులో నగరంలో వరద ముంపు సమస్యలను శాశ్వతంగా నివారించేందుకు ప్రతిపాదించిన స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ల నిర్మాణం అత్యంత కీలకమని, దీనికి త్వరగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఖిలా వరంగల్‌లోని మోటు అభివృద్ధి, వరంగల్ బస్ స్టేషన్ ఆధునికీకరణ, హనుమకొండ చౌరస్తా జంక్షన్ అభివృద్ధి పనులను వివరించారు. నగరంలో వాహనాల రద్దీని తగ్గించేందుకు ప్రతిపాదించిన మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ప్రాజెక్ట్ డీపీఆర్‌ను సమర్పించినట్లు వెల్లడించారు. వరంగల్ నగరానికి సంబంధించి జిల్లా యంత్రాంగం సిద్ధం చేసిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల డీపీఆర్‌ల పట్ల కేంద్ర మిషన్ డైరెక్టర్ ఇషా కలియా పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్ కుమార్, ఈఈ రవికుమార్, 'కుడా' సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావుతో పాటు పలువురు శాఖాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేలకే దిక్కులేకపోతే.. సామాన్య ప్రజల పరిస్థితేంటి?



- బీఆర్ఎస్ నేత మన్నె గోవర్ధన్ రెడ్డి
- కాంగ్రెస్ అసమర్థ పాలనపై ధ్వజమెత్తిన ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఇంచార్జ్
- సొంత పార్టీ ఎమ్మెల్యేలే రాజీనామా చేస్తామంటున్నారన్న మన్నె

హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి అసమర్థతతో నడుస్తోందని, సొంత పార్టీ ఎమ్మెల్యేలకే నిధులు ఇవ్వలేని పరిస్థితిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని ఖైరతాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మన్నె గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎండగట్టారు. కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరచి రేవంత్ రెడ్డి పాలన వాస్తవాలను గ్రహించాలని గోవర్ధన్ రెడ్డి హితవు పలికారు. అధికార పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ప్రభుత్వ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ రాజీనామాకు సిద్ధపడటం రాష్ట్రంలో నెలకొన్న దయనీయ పరిస్థితికి అద్దం పడుతోందన్నారు. నిన్న ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తే, నేడు రాజగోపాల్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. "అధికారంలో ఉన్న ఎమ్మెల్యేలకే నిధులు అందక, నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులు చేయలేని దుస్థితి ఉంటే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటి?" అని ఆయన ప్రశ్నించారు. బిల్లులు చెల్లించకపోవడం, నిధులు కేటాయించకపోవడం, అభివృద్ధిని పూర్తిగా పక్కనబెట్టడమేనా కాంగ్రెస్ మార్క్ పాలన అని నిలదీశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ఎక్కడా కంటికి కనిపించే అభివృద్ధి లేదని ఆయన విమర్శించారు. ఒకవైపు రైతులు వివిధ సమస్యలతో సతమతమవుతుంటే, మరోవైపు సొంత పార్టీ ఎమ్మెల్యేలే తిరుగుబాటు ధోరణిలో ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకే కాకుండా, సొంత పార్టీ నాయకులకు కూడా న్యాయం జరగడం లేదని, రోజురోజుకూ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల ముందే బయటపడుతున్నాయని ఆరోపించారు.

వాయిస్ ఆఫ్ Voice of Vande Bharath
వందే భారత్
VOICE OF VANDE BHARATH
బుధవారం, నవంబర్ 04, 2026

మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత అధికారులదే




- వరికెల కిషన్ రావు
- ఏనుమాముల మార్కెట్‌లో పత్తి ధరలు తగ్గడంపై తక్షణమే విచారణ జరిపించాలి
- రైతు రక్షణ సమితి నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ సెక్రటరీకి వినతిపత్రం అందజేత

వరంగల్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రైతులు కష్టపడి పండించిన పంటకు మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత మార్కెట్ అధికారులపైనే ఉందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు స్పష్టం చేశారు. మంగళవారం సమితి నాయకులతో కలిసి ఆయన ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించి, పత్తి రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీనివాస్‌ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ.. ఇతర వ్యవసాయ మార్కెట్లతో పోలిస్తే ఏనుమాముల మార్కెట్‌లో పత్తికి తక్కువ ధరలు లభించడంపై రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మార్కెట్‌లో పారదర్శకంగా బహిరంగ వేలం నిర్వహించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. కొనుగోళ్లలో వ్యాపారుల మధ్య కుమ్మక్కు ఉందా లేక కృత్రిమంగా ధరలు నియంత్రిస్తున్నారా అనే అంశంపై అధికారులు సమగ్ర విచారణ జరిపించాలి. రైతుల పత్తికి సరైన ధర నిర్ణయించేలా వ్యాపారులకు స్పష్టమైన నిబంధనలు జారీ చేయాలి. పత్తి నాణ్యత, తేమ శాతం నెపంతో రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా నిబంధనల ప్రకారమే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. 'ఎల్ నినో' ప్రభావంతో వర్షాలు పడక పత్తి దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, ఎకరాకు రావాల్సిన దిగుబడి రాక పెట్టిన పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితి దాపురించిందన్నారు. ఇలాంటి సంక్షోభ సమయంలో ధరల్లో కోతలు విధించడం రైతులను కోలుకోలేని దెబ్బ తీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసియాలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ అయిన ఏనుమాముల.. రైతుల చెమటకు తగిన ప్రతిఫలం అందించే కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు చౌళ్ల రామారావు, జిల్లా కార్యదర్శి సురాబు బాబురావు, నాయకులు నాగుర్ల రాజీరు, భాషబోయిన కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

కాళేశ్వరంలో భూసేకరణ పేరుతో రైతులకు శఠగోపం!

- గుంట భూమి లక్షల్లో ఉంటే ఇస్తున్నది వేలల్లోనే
- రైతుల తీవ్ర ఆవేదన
- అమలుకు నోచుకోని 2013 'ఆర్ అండ్ ఆర్' ప్యాకేజీ..
- తీవ్ర స్థాయిలో మండిపడుతున్న బాధితులు
- న్యాయం చేయకపోతే భూసేకరణను అడ్డుకుంటామని హెచ్చరిక



మహాదేవపూర్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా, దక్షిణ కాశీగా పేరొందిన కాళేశ్వరంలో అష్ట తీర్థాలు, ఘాట్ల అభివృద్ధి పేరుతో జరుగుతున్న భూసేకరణ రైతుల పాలిట శాపంగా మారిందనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. బహిరంగ మార్కెట్‌లో గుంట భూమి రూ. లక్షల్లో పలుకుతుంటే, ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ ధరల నెపంతో వేలల్లో ఇచ్చి మమ అనిపిస్తోందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ ఘాట్ ఏర్పాటు నుంచి నేటి వరకు జరుగుతున్న ప్రతి భూసేకరణలోనూ తామే తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. కాళేశ్వరంలో ప్రస్తుతం గుంట భూమి బహిరంగ మార్కెట్ ధర రూ. 2 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు పలుకుతోంది. ప్రధానంగా గోదావరి తీరంలో, కాళేశ్వర ముక్తీశ్వర ఆలయానికి, ప్రయాణ ప్రాంగణానికి సమీపంలో ఉండే భూములకు అంతకంటే ఎక్కువే ధర ఉంది. కానీ అధికారులు మాత్రం ప్రభుత్వ మార్కెట్ విలువను చూపుతూ ఎకరానికి కేవలం లక్షల్లోనే లెక్కలు కడుతున్నారని రైతులు నిరసిస్తున్నారు. బయట విక్రయిస్తే లక్షలు వచ్చే భూములకు ప్రభుత్వం వేలల్లో ఇస్తూ అన్యాయం చేస్తోందని ప్రశ్నిస్తున్నారు.

- అటకెక్కిన 'ఆర్ అండ్ ఆర్' ప్యాకేజీ

గోదావరి మెయిన్ ఘాట్ నిర్మాణం నాటి నుంచి నేటి వరకు భూములు కోల్పోయిన రైతులకు పునరావాస, పునర్నిర్మాణ (R&R) ప్యాకేజీ వర్తించకపోవడంపై అధికారులు, పాలకుల తీరుపై బాధితులు మండిపడుతున్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం గుంట భూమి పోయినా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అందించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు సొంత నిబంధనలతో రైతులను దగా చేస్తున్నారని ఆరోపించారు. మెయిన్ ఘాట్ నుంచి నేటి సరస్వతీ ఘాట్ వరకు ప్రతిసారీ భూములు త్యాగం చేసింది రైతులే అయినా, అభివృద్ధి ఫలాలు మాత్రం కాంట్రాక్టర్లు, వ్యాపారులకే దక్కుతున్నాయని విమర్శించారు. తమకు సరైన బహిరంగ మార్కెట్ ధరతో పాటు పూర్తిస్థాయి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని, లేనిపక్షంలో ముమ్మందు జరిగే భూసేకరణ ప్రక్రియను అడ్డుకుంటామని రైతులు స్పష్టం చేశారు.

బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ



మహాదేవపూర్,వాయిస్ ఆఫ్ వందే భారత్ : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు పుట్ట మధూకర్ మంగళవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న బీఆర్ఎస్ నాయకుల కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. బీఆర్ఎస్ నాయకులు రేవేల్లి సంతోష్, సతీష్‌ల తల్లి గత కొన్ని రోజులుగా డయాలసిస్ చికిత్స పొందుతూ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పుట్ట మధు నేరుగా వారి నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య చికిత్సల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కాళేశ్వరం ఆలయ మాజీ ధర్మకర్త అడప సమ్మయ్య నివాసంలో ఏర్పాటు చేసిన తేనీటి విందులో పుట్ట మధు పాల్గొన్నారు. స్థానిక రాజకీయ పరిణామాలు, పార్టీ వ్యవహారాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక బీఆర్ఎస్ నాయకులు, శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఢిల్లీలో కుస్తీ.. గల్లీలో దోస్తీ!

- కాంగ్రెస్, బీజేపీల రాజకీయ డ్రామాలు
- కరువుతో తెలంగాణ తల్లడిల్లుతుంటే రేవంత్, అమిత్ షాల బాధ్యతారాహిత్యం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్
- అమలవుతోంది 'అనుముల రాజ్యాంగమా'? 'అంబేద్కర్ రాజ్యాంగమా'?
- డీజీపీని నిలదీసిన బీఆర్ఎస్
- తెలంగాణకు రూ.20 వేల కోట్ల కరువు సాయం ప్రకటించాలని విజ్ఞప్తి



హైదరాబాద్, వాయిస్ ఆఫ్ వందే భారత్ : రాష్ట్రం తీవ్ర కరువు కాటకాలతో, పాతాళానికి పడిపోయిన భూగర్భ జలాలతో రైతంగం అల్లాడుతుంటే అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీలు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ రాజకీయ విన్యాసాలు చేస్తున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి, తొట్ల స్వామి యాదవ్, కిషోర్ గౌడ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. కేసీఆర్ పాలనలో పుష్కలంగా నీళ్లతో కళకళలాడిన తెలంగాణ, నేడు రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల మళ్లీ 'బోర్ల రాజ్యాంగా' మారిందని శ్రవణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి, మార్చిలోనే వాతావరణ శాఖ 'ఎల్ నినో' వల్ల కరువు రాబోతుందని హెచ్చరించినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించిందన్నారు. సుమారు 1,000 టీఎంసీల గోదావరి, కృష్ణా జలాలు సముద్రంపాలవుతుంటే ప్రభుత్వం కళ్లు అప్పగించి చూస్తోందని, కన్నెపల్లి వద్ద కేవలం రూ. 10 కోట్లతో రబ్బర్ డ్యామ్ కడితే నీటిని కాపాడుకునే అవకాశం ఉన్నా ఆ సోయి కూడా ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు.

అమిత్ షా పర్యటనపై ప్రశ్నల వర్షం

హైదరాబాద్‌కు వచ్చిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా కరువు బారిన పడ్డ రైతుల కష్టాలపై ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం బాధాకరమన్నారు. అసెంబ్లీ కోరిన రూ. 20,000 కోట్ల కరువు సహాయంపై అమిత్ షా ఎందుకు నోరు విప్పలేదని ప్రశ్నించారు. ప్రధాని మోదీ, అమిత్ షా బహాటంగా ఆరోపిస్తున్న 'ఆర్‌ఆర్ టాక్స్' ఆరోపణలు నిజమైతే తమ వద్ద ఉన్న సీబీఐ, ఈడీలతో విచారణ ఎందుకు జరిపించడం లేదని, ఇది 'ఢిల్లీలో కుస్తీ – గల్లీలో దోస్తీ'కి నిదర్శనం కాదా అని నిలదీశారు.



పోలీసుల పక్షపాతం – డీజీపీకి ప్రశ్న

కాంగ్రెస్, బీజేపీల ధర్నాలకు అనుమతులిచ్చే పోలీస్ శాఖ, ప్రజల పక్షాన పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులను గొర్రెలు, మేకల తరహాలో అక్రమంగా ముందస్తు అరెస్టులు చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో అమలవుతున్నది "అనుముల రాజ్యాంగమా?" లేక "అంబేద్కర్ రాజ్యాంగమా?" అని డీజీపీని ప్రశ్నించారు. కరువు సాయం: కేంద్ర ప్రభుత్వం తక్షణమే తెలంగాణకు రూ. 20,000 కోట్ల కరువు సహాయ నిధులను విడుదల చేయాలి. కన్నెపల్లి వద్ద తక్షణమే రబ్బర్ డ్యామ్ నిర్మించి నీటిని ఎత్తిపోసి రైతాంగాన్ని, తాగునీటి అవసరాలను ఆదుకోవాలి. 1,000 టీఎంసీల నీళ్లు సముద్రం పాలవ్వడంపై ప్రభుత్వం వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలి. 'ఆర్ఆర్ టాక్స్' ఆరోపణలపై వెంటనే సీబీఐ లేదా ఈడీ విచారణ వేయాలి, లేదా అమిత్ షా ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ప్రతిపక్ష నాయకులపై అక్రమ ముందస్తు అరెస్టులు ఆపి, ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే హక్కును కాపాడాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు పాల్వాయి స్రవంతి రెడ్డి, తొట్ల స్వామి